క్లుప్తంగా

బాధితులకు ఆర్థికసాయం

నల్లగొండ : పట్టణంలోని 12వ వార్డు మాధవనగర్‌లో కొడిదల పార్వతమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బాధిత కుటుంబానికి నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి ద్వారా గురువారం రూ.20 వేలు అందజేశారు.

రాజగోపాల్‌రెడ్డి ఆర్థికసాయం

మునుగోడు : మండలంలోని పులిపలుపుల గ్రామానికి చెందిన పోషగోని వెంకన్న అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడు. వెంకన్న అంత్యక్రియల నిమిత్తం మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పంపిన రూ. 10వేల నగదును బీజేపీ మండల అధ్యక్షుడు తాటికొండ సైదులు గురువారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఎమ్మెల్యే కూసుకుంట్ల ఆర్థికసాయం

మర్రిగూడ : మండలంలోని సరంపేట గ్రామానికి చెందిన దామెర అభిలాష్ ఇటీవల ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గురువారం రూ.10వేలను బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు వర్కాల వెంకటేష్ ద్వారా అందజేశారు.

అక్రమ కట్టడాలు నిలిపివేయాలి

మునుగోడు : మండల కేంద్రంలోని ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను నిలిపివేయాలని కోరుతూ బీఎస్పీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు పందుల సురేష్, మందుల సైదులు గురువారం తహసీల్దార్ నరేందర్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతుంటే అధికారులు పట్టించుకోకపోవడం విచారకరమన్నారు.

సమ్మె నోటీసు అందజేత

నల్లగొండ రూరల్ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మధ్యాహ్న భోజన కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం మండల విద్యాశాఖ కార్యాలయ అధికారి లక్ష్మికి సమ్మె నోటీసు అందజేశారు. దండెంపల్లి సత్తయ్య , అనురాధ, విజయలక్ష్మి, పుష్పలత, ఇందిరా, ఎల్లమ్మ, సైదమ్మ పాల్గొన్నారు.

సృజనమణికి ఘన నివాళి

మునుగోడు : కాంగ్రెస్ పార్టీ దివంగత నాయకుడు పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి సతీమణి సృజనమణి మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ మునుగోడులో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మేకల ప్రదీప్ రెడ్డి, మారగోని అంజయ్య గౌడ్, మల్లయ్య యాదవ్, ఏరేళ్ల సైదులు, బోయపర్తి లింగయ్య, కృష్ణ, పర్వతాలు పాల్గొన్నారు.

ప్రశంసా పత్రాలు అందజేత

నకిరేకల్ : మట్టి వినాయకుల విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతున్న నిర్వాహకులకు గురువారం నకిరేకల్‌లో జన విజ్ఞాన వేదిక, పర్యావరణ పరిరక్షణ కమిటీల ఆధ్వర్యంలో ప్రశంసాపత్రాలు అందజేశారు. జన విజ్ఞాన వేదిక అధ్యక్షుడు కనుకుంట్ల విద్యాసాగర్‌రెడ్డి, నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

రూ.లక్ష పలికిన లడ్డూ

చిట్యాల : ఉరుమడ్ల గ్రామంలో ఆదర్శ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం చేతిలో లడ్డూకు గురువారం వేలం నిర్వహించారు. గ్రామానికి చెందిన కుంభం నర్సింహ లక్ష రూపాయల పాటపాడి వేలంలో లడ్డూను దక్కించుకున్నారు. ఆ గ్రామ సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి లడ్డూను నర్సింహకు అందజేసి సత్కరించారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నల్లగొండ టౌన్ : మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ గార్డ్ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులు గురువారం విధులు బహిష్కరించి ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న కార్మికులకు నాలుగు నెలలుగా వేతనాలు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

పల్లెలు పరిశుభ్రంగా ఉండాలి

నకిరేకల్: పల్లెలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని డీఆర్‌డీఓ కాళిందిని అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామంలో గురువారం పలు కార్యక్రమాలను నిర్వహించారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీపీఎం మోహన్‌రెడ్డి, ఎంపీడీఓ అండాలు, ఎంపీటీసీ ఇమడపాక లక్ష్మీ వెంకన్న, ఐకేపీ ఏపీఎం ప్రభాకర్ పాల్గొన్నారు.

రెండెకరాల భూమి ఇవ్వాలి

మర్రిగూడ : శివన్నగూడ, కిష్టరాయనపల్లి రిజర్వాయర్‌లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు నూతన ఆయకట్టులో రెండెకరాల భూమి అందించాలని మానవ హక్కుల వేదిక కోరింది. ఇటీవల రిజర్వాయర్ పరిధిలో ముంపునకు గురవుతున్న గ్రామాల్లో పర్యటించి ప్రభుత్వం అందించే పరిహారం, ప్రస్తుతం మార్కెట్ విలువ తెలుసుకున్నారు. అనంతరం 8 డిమాండ్లతో కూడిన ప్రకటనను గురువారం విడుదల చేశారు. ఉభయ రాష్ట్రాల సమన్వయ కమిటీ సభ్యులు ఎస్.జీవన్‌కుమార్, వసంతలక్ష్మి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గురవయ్య, వీరస్వామి, హరేందర్, సులోచన, దశరథ, రోహిత్, పాండురంగారావు ఉన్నారు.

హరితహారంపై పర్యవేక్షణ కరువు

- గతంలో నాటిన వాటి కిందనే మళ్లీ మొక్కలు నాటుతున్న కూలీలు
- నీరు పోయకపోవడంతో ఎండిపోతున్న మొక్కలు



పగిడిమర్రి-దోరెపల్లి గ్రామాల మధ్య రహదారిలో వాడిపోతున్న మొక్కలు



గతంలో నాటిన మొక్క కిందే నాటిన మరో మొక్క

కనగల్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం కొందరు అధికారుల నిర్లక్ష్యం కారణంగా నీరుగారుతోంది. కేవలం లెక్కల కోసమే మొక్కలు నాటుతూ చేతులు దులుపుకుంటున్నారని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం కనగల్ మండల వ్యాప్తంగా 31 గ్రామాల్లో మూడు లక్షల పదివేల మొక్కలు వన నర్సరీల్లో పెంచారు. గ్రామానికి 10వేల చొప్పున మొక్కలు నాటాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

చోద్యం చూస్తున్న అధికారులు

రోడ్డుకు అతి దగ్గరగా ఉపాధి హామీ కూలీలు మొక్కలు నాటుతున్నారు. అధికారుల కళ్ల ఎదుటే ఇలా మొక్కలు నాటుతున్నా వారు మాత్రం తమకేమీ పట్టనట్లు చోద్యం చూస్తున్నారు. గతంలో హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కల కిందే మళ్లీ ఈ సంవత్సరం మొక్కలు నాటారు. నాటిన మొక్కలు సైతం పిచ్చిచెట్ల మధ్యలో కలిసిపోయాయి.

పర్యవేక్షణ లేకపోవడంతోనే..

మండల స్థాయి అధికారులు కార్యాలయానికే పరిమితం కావడంతో పర్యవేక్షణ లేక కిందిస్థాయి అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. మొక్కలు నాటడమే తప్ప నీరు సరిగ్గా పోయకపోవడంతో నాటిన కొద్ది రోజుల్లోనే ఎండిపోయే పరిస్థితి నెలకొంది. నాటిన మొక్కలకు కూడా ట్రీగార్డ్స్, ముళ్ల కంచె వేయకపోవడంతో మేకలపాలు అయ్యాయి.

నాటిన మొక్కల కిందే మళ్లీ నాటుతున్నారు



బీటీ రోడ్లకు ఆనుకుని మొక్కలు నాటుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. గతంలో నాటిన మొక్కల కిందే మళ్లీ మొక్కలు నాటుతున్నారు. మండల స్థాయి అధికారి పర్యవేక్షణ లేకపోవడంతోనే కిందస్థాయి అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారు. –కానుగు లింగస్వామి, జి యడవల్లి

స్థలం ఉండడం లేదు

బీటీ రోడ్లకు ఆనుకుని రైతులు పంట పొలాలను సాగు చేయడం వల్ల మొక్కలు నాటేందుకు స్థలం ఉండడం లేదు. స్థలం ఉన్నచోట రోడ్డుకు దగ్గరగా మొక్కలు నాటిన గ్రామాల్లో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. –సోమసుందర్‌రెడ్డి ఎంపీడీఓ కనగల్

కేసీఆర్ నాయకత్వంలోనే అభివృద్ధి



దర్వేశిపురం ఆలయంలో పూజలో పాల్గొన్న జెడ్పీ చైర్మన్ బండా, ఎమ్మెల్యే కంచర్ల

కనగల్ : సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని పల్లెలు అభివృద్ధి చెందాయని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని బోయినపల్లి గ్రామంలో రూ.70 లక్షల వ్యయంతో సీసీ రోడ్లను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు.

గణనాథులు వద్ద పూజలు

దర్వేశిపురం, పర్వతగిరి, కనగల్, బుడుమర్లపల్లి, బోయినపల్లి, జి యడవల్లి, కురంపల్లి గ్రామాల్లో నెలకొల్పిన గణనాథుల వద్ద ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పూజలు నిర్వహించారు. బోయినపల్లిలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా దర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం వద్ద జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన గణేశ్ విగ్రహం వద్ద పూజలు నిర్వహించారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. బుడుమర్లపల్లి, పర్వతగిరి గ్రామాల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, ఎంపీపీ కరీంపాష, జెడ్పీటీసీ చిట్ల వెంకటేశంగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని యాదయ్యగౌడ్, ఆలయ చైర్మన్ అల్లుబెల్లి నర్సింహారెడ్డి, సర్పంచ్‌లు అంజమ్మరామచంద్రు, కారింగు పార్వతమ్మజానయ్యగౌడ్, యాదమ్మమారయ్య, కరుణశ్రీరవీందర్, ఎంపీటీసీలు శైలజ, సైదులు పాల్గొన్నారు.

ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా



మునుగోడు : జక్కలవారిగూడెంలో శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి

మునుగోడు : మునుగోడును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కచలాపురం -కిష్టాపురం గ్రామాల మధ్య బీటీ రోడ్డు మరమ్మతు పనులతోపాటు జక్కలవారిగూడెంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు, ఇటీవల నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు రూ. 400 కోట్ల నిధులతో అనేక అభివృద్ధి పనులు చేపట్టానన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని నిధులు మంజూరు చేయించి ప్రతి గ్రామంలో ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తానన్నారు. ఎంపీపీ కర్నాటి స్వామి, పంచాయతీరాజ్ డీఈ రఘుపతి, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బండా పురుషోత్తం రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు గజ్జల బాలరాజుగౌడ్, జక్కలి శ్రీను, ఎంపీటీసీ చెర్కు కృష్ణయ్య, ఏతాలు రామకృష్ణ, శిరీష్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం

మర్రిగూడ : మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని సరంపేట తండా నుంచి దామెరభీమనపల్లి వరకు రూ.70 లక్షల నిధులతో బీటీరోడ్డు పనులు, కుదభాక్షపల్లి నుంచి సాయిబండా తండా గ్రామాల మధ్య రూ.45లక్షలతో బ్రిడ్జి నిర్మాణం, రాజాపేట తండాలో రూ.20లక్షలతో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు. అంతకుముందు గణనాథుల వద్ద ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల కన్వీనర్ బచ్చు రామకృష్ణ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్, సర్పంచ్‌లు వెన్నమల్ల వెంకటమ్మమధుకర్, ఆంబోతు సుధాకర్‌నాయక్, నేనావత్ సక్కుబాయి బిచ్చానాయక్, నల్లా యాదయ్య, దామెరభీమనపల్లి ఎంపీటీసీ సిలివేరు విష్ణు, పీఏసీఎస్ చైర్మన్లు పందుల యాదయ్య, బాలం నర్సింహ పాల్గొన్నారు.

'నెల్లూరి నెరజాన' సినిమా ఎడిటర్ నకిరేకల్ వాసి

నకిరేకల్ : నెల్లూరి నెరజాన సినిమాకు నకిరేకల్ మండలం నెల్లిబండ వాసి గుడుగుంట్ల శేఖర్ ఎడిటర్ వ్యవహరించారు. ఈ సినిమాను శుక్రవారం నకిరేకల్‌లోని శ్రీవేంకటేశ్వర థియేటర్‌లో విడుదల చేస్తున్నామని శేఖర్ గురువారం నకిరేకల్‌లో వెల్లడించారు.

పోస్టర్ ఆవిష్కరణ

మర్రిగూడ : ఈ నెల 25న చండూర్‌లో నిర్వహించనున్న రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ నియోజకవర్గ చైర్మన్ మల్గ యాదయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.

నాంపల్లి : ఈ నెల 25న చండూర్ మండల కేంద్రంలో జరిగే రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని మునుగోడు నియోజక వర్గ పొలిటికల్ ఫ్రంట్ మీడియా చైర్మన్ మల్ల యాదయ్య కోరారు. సమావేశానికి సంబంధించిన పోస్టర్‌ను నాంపల్లిలో ఆవిష్కరించి మాట్లాడారు.

అంగడిపేట వాసికి డాక్టరేట్



డాక్టరేట్ పట్టా అందుకుంటున్న నకిరేకంటి మధు

చండూరు : చండూరు మున్సిపాలిటీలోని అంగడిపేటకు చెందిన నకిరేకంటి మధుకు డాక్టరేట్ వరించింది. భారత రక్షణ శాఖకు చెందిన డాక్టర్ వై.హేమలత (సైంటిస్ట్ –జి డిఎల్ఆర్ఎల్) పర్యవేక్షణలో మైక్రోవేవ్ రిసీవర్ అప్లికేషన్స్ కోసం ఎంబెడెడ్ ఆర్ఎఫ్ స్విచ్చబుల్ ఫిల్టర్ బ్యాంకు ఆర్కిటెక్చర్ అనే అంశంపై మధు పరిశోధన పూర్తి చేయడంతో డాక్టరేట్ లభించింది. సైంటిస్ట్ హేమలత చేతులమీదుగా మధు గురువారం పట్టా అందుకున్నారు.

గుడివాడ వాసికి..



జానయ్య

కేతేపల్లి: మండలంలోని గుడివాడ గ్రామానికి చెందిన చెవుగోని జానయ్య ఉస్మానియా యూనివర్సిటీ గణితశాస్త్రం విభాగం నుంచి డాక్టరేట్ పట్టా పొందారు. ఉస్మానియా యూనివర్సిటీ గణిత విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ జి.ఉపేందర్‌రెడ్డి పర్యవేక్షణలో 'థర్మల్ డిఫ్యూజన్ అండ్ డిఫ్యూజన్ థర్మో ఎఫెక్ట్స్ ఆన్ న్యానోఫ్లూయిడ్ ఫ్లో ఇన్ ప్రెజెన్స్ ఆఫ్ మ్యాగ్నటిక్ ఫీల్డ్ ఎ న్యూమరికల్ స్టడీ'అనే అంశంపై జానయ్య పరిశోధన చేశారు. జానయ్య శేర్‌లింగపల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణిత అధ్యాపకుడిగా పని చేస్తున్నారు. గురువారం కళాశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ నిఖత్ అంజుమ్, వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి, తల్లిదండ్రులు అంజయ్య, రాములమ్మలు జానయ్యకు అభినందనలు తెలిపారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మె

నల్లగొండ టౌన్ : జిల్లా కేంద్రంలోని సీడీపీఓ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ ఉద్యోగులు చేస్తున్న సమ్మె గురువారం కొనసాగింది. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ సలీం, నారి అయిలయ్య, పాలడుగు నాగార్జున, సరోజ, దండెంపల్లి సత్తయ్య, నర్సింహ, విజయలక్ష్మి, ప్రమీల, రేణుక, సునిత, విజయ, సరిత, పార్వతమ్మ, భిక్షం పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గురువారం అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు చేపట్టిన సమ్మెకు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న సంఘీభావం తెలిపారు. అంగన్‌వాడీలు ఒంటి కాలుపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ సిబ్బంది లక్ష్మి, సైదమ్మ, నూనె యాదమ్మ, విజయ, ఉమా తదితరులున్నారు.

చండూరు : చండూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ సిబ్బంది చేస్తున్న సమ్మె గురువారం 11వ రోజుకు చేరుకుంది. సమ్మెకు సీపీఎం నాయకులు మద్దతు తెలిపారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, జెడ్పీటీసీ పోతుల ధనుంజయ గౌడ్, దోటి వెంకన్న, మొగుదాల వెంకటేశం, బొడ్డు వెంకన్న, బరిగెల రమణమ్మ, నాగమణి, కేదారి, జగదీశ్వరి, తారక పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే తెలంగాణ సమగ్రాభివృద్ధి



కేతేపల్లి : పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కేతేపల్లి : సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ సమగ్రాభివృద్ధి సాధ్యమని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని కొండకిందిగూడెం గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన 30 కుటుంబాల వారు స్థానిక సర్పంచ్ గోలి మంజులవేణుమాధవరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు మద్దతుగానే వివిధ పార్టీల నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. బీఆర్‌ఎస్‌లో చేరినవారిలో కోట్ల లింగయ్య, కోట్ల వీరాస్వామి, కోట్ల శ్రీను, కోట్ల వెంకటయ్య, కోట్ల రామలింగం, సాగర్, చిరంజీవి, గోపయ్య, నాగయ్య, యోగానందం, తిరుపతమ్మ, అంజయ్య, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

వెంబాయిలో అన్నదానం

చిట్యాల : మండలంలోని వెంబాయి గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపం వద్ద గురువారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉత్సవ నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అంతకుముందు గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి వినాయకుడి మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. చిట్యాల మండల బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ జనగాం నర్సింహగౌడ్, వనమా వెంకటేశ్వర్లు, నక్క జానయ్య, బత్తుల వెంకన్న, పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేసేందుకే ఆరు గ్యారెంటీలు

కట్టంగూర్ : కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో అమలుకు సాధ్యం కాని పథకాలతో తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి అన్నారు. గురువారం కట్టంగూర్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, జెడ్పీటీసీ తరాల బలరాములు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఏడుకొండలు తదితరులున్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి



చండూరు : కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులర్పిస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్ : ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 11వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి గురువారం స్థానిక బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మిర్యాల యాదగిరి, జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, జెల్లా భిక్షం, దత్త గణేశ్, కర్నాటి యాదగిరి, అల్లి వేణుయాదవ్, మునాస ప్రసన్నకుమార్, వెంకన్న, కృష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

చండూరు : ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని చండూరు మున్సిపల్ కేంద్రంలో గురువారం పద్మశాలి నాయకులు ఘనంగా నిర్వహించారు. చౌరస్తాలోని కొండా లక్ష్మణ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చేనేత సహకార సంఘం అధ్యక్షుడు జూలూరు శ్రీనివాసులు, కౌన్సిలర్లు కోడి వెంకన్న, గుంటి వెంకటేశం, రావిరాల నగేష్ , జూలూరు ఆంజనేయులు, తిరందాసు శ్రీను, చేనేత పరిరక్షణ సేవా సమితి అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్, గంజి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

చండూరు(గట్టుప్పల్) : గట్టుప్పల్ మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 11వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ ఇడం కైలాసం పూలమాల వేసి నివాళులర్పించారు. సర్పంచ్ ఇడం రోజా, సంఘం అధ్యక్షుడు నామని జగన్నాథం, యువజన సంఘం అధ్యక్షుడు పున్న కిశోర్, తిరుందస్ రాములు, చిలుకూరి అంజయ్య, నామని బుచ్చయ్య, సామల యాదయ్య, గంజి రాములు, చేరిపల్లి ఆంజనేయులు, బావండ్ల శ్రీనివాస్, కర్నాటి వెంకటేశం పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ధర్నా



నాంపల్లి : రాస్తారోకో చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నాంపల్లి : పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ నాంపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రాస్తారోకో చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బుషిపాక శాంతకుమార్, జోకు యాదయ్య, ఊరుపాక వెంకటయ్య, మంగి మహేష్, అంబేద్కర్, గిరిబాబు, కాటిక రమేష్, వంగూరు సాయిల్, రామకృష్ణ, రామలింగం, సుధాకర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ పర్యవేక్షకుడు పోలేగాని యాదయ్య డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ గురువారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు ధర్నా చేపట్టారు. జిల్లా తిరుమలేష్, దుబ్బా సంజీవ, జిల్లా జంగయ్య, జిల్లా రవి, రమేష్, కాసారపు రమేష్, బుషిపాక అంబేద్కర్, నవీన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నేతల అరెస్టు

నకిరేకల్ : ఎస్సీ వర్గీకరణ కోసం గురువారం ఎమ్మార్పీఎస్ నేతలు రాష్ట్రవ్యాప్తంగా రాస్తారోకో తలపెట్టడంతో నకిరేకల్‌లోని పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారిలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు మాచర్ల సైదులుమాదిగ, జిల్లా ఉపాధ్యక్షుడు మాచర్ల సుదర్శన్, నాయకులు కందికంటి యాదగిరి, కొత్తపల్లి సైదులు, గాదె రాజు, జిల్లా చంటి తదితరులు ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల అరెస్ట్

చిట్యాల : ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో ప్రవేశపెట్టి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చిట్యాలలోని రైల్వేస్టేషన్‌కు వెళ్లే దారిలో హైవే రోడ్డుపై ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు గురువారం రాస్తారోకో చేశారు. పోలీసులు వెంటనే స్పందించి రాస్తారోకో చేస్తున్న వారిని అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టయినవారిలో నకిరేకల్ నియోజకవర్గ ఎంఎస్పీ పర్యవేక్షకుడు కొమిరె స్వామి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేడి శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు ఎరసాని గోపాల్, పాల కృష్ణ, నోముల పురుషోత్తం, అంబాల ప్రవీణ్‌కుమార్, ఉస్కిల్ల రవి ఉన్నారు.

డీజేను అడ్డుకున్న పోలీసులు

కనగల్ : మండల పరిధిలోని దర్వేశిపురం గ్రామంలో నిబంధనలు అతిక్రమించి డీజే నిర్వహించిన వారిపై కేసులు నమోదు అయినట్లు సమాచారం. బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు పిల్లి రామరాజు గురువారం దర్వేశిపురం ఎల్లమ్మ ఆలయం నుంచి గ్రామం వరకు తన అనుచరులతో డీజే ర్యాలీతో వినాయకుడి విగ్రహాల వద్దకు చేరుకుంటుండగా.. డీజేకి అనుమతి లేదని ఎస్ఐ అంతిరెడ్డి అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు రామరాజు అనుచరులకు మధ్య కాసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. కావాలనే తమపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని పోలీసులతో రామరాజు వాగ్వాదానికి దిగారు. అనంతరం గ్రామంలోకి ర్యాలీగా వెళ్లారు. అనుమతులు లేకున్నా డీజే నిర్వహించడంపై ఉన్నతాధికారులకు సమాచారం అందించినట్లు ఎస్ఐ అంతిరెడ్డి తెలిపారు.

మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

నల్లగొండ రూరల్ : ఈ నెల 26న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద ఆర్టీసీ ఉద్యోగులు నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని నల్లగొండ డిపో జేఏసీ నాయకులు కోరారు. గురువారం స్థానిక డిపో వద్ద మహాధర్నా పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. విలీనం కంటే ముందు పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. జేఏసీ నాయకులు బాసాని వెంకటయ్య, రాజు, నర్సింహ పాల్గొన్నారు.

మహిళల భద్రతకే షీ టీం పోలీస్

నల్లగొండ క్రైం : మహిళలకు భద్రత, భరోసా కల్పించేందుకే షీ టీం పోలీస్ ఉందని షీటీం సీఐ రౌతు గోపి అన్నారు. మహిళల రక్షణకు తీసుకుంటున్న చర్యలపై గురువారం పట్టణంలోని మహిళా జూనియర్ కళాశాలలో సీఐ వివరించారు. ప్రేమ పేరిట వేధించినా, అసభ్యకరంగా ప్రవర్తించినా షీటీం పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అమీనా, భరోసా, షీటీం సిబ్బంది గోవర్ధన్, అనిత, విజయలక్ష్మి, లీలాదేవి, రమాదేవి, స్వామి, కిరణ్, జావెద్, సైదులు, అయేషా, దేవమణి, మంగమ్మ, బాలు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలలో అస్తవ్యస్తంగా పారిశుద్ధ్యం



చిట్యాల ఎనిమిదో వార్డులో డ్రెయినేజీ దుస్థితి

అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మించాలి



ఇందిరానగర్‌లో డ్రెయినేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం లేదు. డ్రెయినేజీ చెత్తాచెదారంతో నిండి ఉంటోంది. దీంతో దోమలు, ఈగలతో ఇబ్బందులు పడుతున్నాం. విష జ్వరాలు వచ్చే ప్రమాదం ఉంది. అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మించి సమస్యను పరిష్కరించాలి. -ముజాహిద్, ఎనిమిదో వార్డు, చిట్యాల మున్సిపాలిటీ

చిట్యాల : పట్టణంలోని పలు వార్డులో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. చిట్యాల పట్టణంలోని ఎనిమిదో వార్డు ఇందిరానగర్‌లో మసీదు సమీపంలో ఇళ్ల మధ్య నుంచి వెళ్లే డ్రెయినేజీని శుభ్రం చేయడం లేదు. దీంతో దోమలు, ఈగలతో ఆ వార్డు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కాగా ఆ డ్రెయినేజీని ఇరుకు వీధిలో నిర్మించడంతో శుభ్ర పరిచేందుకు పారిశుద్ధ్య కార్మికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఎనిమిదో వార్డులోని చెన్నారపు నర్సింహ, పగిడిపాటి నర్సింహ గృహాల మధ్య డ్రైయినేజీ ఉంది. ఈ డ్రెయినేజీలో మురుగు నిండి కిందకు సాఫీగా పారడం లేదు. సిక్కు మతస్తులు నివాసం ఉండే ప్రాంతంలో సర్వీస్ రోడ్డు పక్కన పూర్తి స్థాయి డ్రెయినేజీ నిర్మాణం లేక మురుగు అస్తవ్యస్తంగా పారుతోంది. మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకుని మురుగు సాఫీగా వెళ్లేలా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.


ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం

చిట్యాల : నకిరేకల్ నియోజకవర్గ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికై న పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు కె.శ్రీదేవిని గురువారం ఆ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం గోలి స్లీవమ్మ, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, వనజ, మాధవి, భవిత కేంద్రం ఉపాధ్యాయులు బోయ శ్రీనివాసులు, ఆవుల గీత, తదితరులు పాల్గొన్నారు.

బీసీ, ఎస్సీ, ఎస్టీలకు 93 శాతం రిజర్వేషన్ కేటాయించాలి

నల్లగొండ టౌన్ : మహిళా రిజర్వేషన్లలో 93 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు వాటా కేటాయించాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాంబాబు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో మహిళా రిజర్వేషన్ బిల్లు పత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్లలలో బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు 93 శాతం రిజర్వేషన్లను కల్పిస్తే ధర్మసమాజ్ పార్టీ బిల్లుకు మద్దతు ఇస్తుందన్నారు. ఈ కార్యమ్రంలో ఎల్లయ్య, వెంకన్న, శ్రీను, జగన్, శంకర్, వినోద్, శివ, శ్రీను, నాగార్జున,, ఈశ్వర్, సత్యవతి, రజిత, జ్యోతి, పార్వతి పాల్గొన్నారు.

'నాంపల్లిపై ఎమ్మెల్యేది సవతి తల్లి ప్రేమ'



దీక్షలో కూర్చున్న నాయకులు

నాంపల్లి : మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి నాంపల్లి మండలంపై సవతి తల్లి ప్రేమ చూపుతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్ము భిక్షం విమర్శించారు. నాంపల్లిని రెవెన్యూ డివిజన్ చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల పక్ష నాయకులు చేస్తున్న రిలే దీక్షలు గురువారం 9వ రోజుకు చేరాయి. దీక్షకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. అంబేద్కర్ యువ కేంద్రం జాతీయ అధ్యక్షుడు గాలేంక గురుపాదం, కొరె సాయిరాం, సీపీఐఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, ఊరుపాక వెంకటయ్య, షేక్ ఖజాబీ, రాంబాబు, శివ, కృష్ణయ్య తదితరులున్నారు.

పేదలకు న్యాయం చేయాలి

శాలిగౌరారం : డబుల్ బెడ్‌రూం ఇళ్ల పంపిణీలో న్యాయం చేయాలని కోరుతూ తక్కెళ్ళపహాడ్ గ్రామస్తులు మండల కేంద్రంలో గురువారం తహసీల్దారు పాల్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ సతీష్‌ను గ్రామస్తులు వేడుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తక్కెళ్ళపహాడ్‌లో తెలంగాణ ఆవిర్భావానికి ముందు గత ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇచ్చిందని, తెలంగాణ ఆవిర్భావం తర్వాత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఆ స్థలంలోనే డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలు చేపట్టిందన్నారు. ఇళ్ల స్థలాలను ప్రభుత్వం తీసుకునే సమయంలో ఇళ్ల స్థలాలు ఇచ్చిన లబ్ధిదారులకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. కానీ ఇప్పుడు అనర్హులకు ఇళ్లు పంపిణీ చేసేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గ్రామస్తుల వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తీర్వారి మల్లయ్య, బండపల్లి కొమరయ్య, వడ్లకొండ పరమేశ్ ఉన్నారు.